కథ



# ఇట్స్ మై చాయిస్...

**జ్యోతి వలబోజు**

“శాలినీ! వంటైందా? ఆఫీసుకు లేట్ అవుతుంది. రోజూ పొద్దున్నే అరుస్తూ ఉండాలి. ఒక్క పని టైముకు చేయవు! పెళ్లిచూపుల్లో మీ వాళ్లు, ‘మా అమ్మాయి వంటలు బాగా చేస్తుంది, ఇల్లు చక్కగా ఉంచుకుంటుంది’ అని తెగ కోతలు కోశారు. చదువు, అందం, కుటుంబం, అన్నీ చూసి పెళ్లి చేసుకుంటే నా బ్రతుకు ఇలా తెల్లారింది. రోజూ లేట్ అవుతూంది. ఆఫీసులో తిందామంటే అదో అడ్డమైన గడ్డి. ఖర్మ. ఖర్మ..!”

“ఇదేంటి! ఈ సోఫా కవర్లు ఇంకా మార్చలేదు? ఆ టీవీ మీద దుమ్ము కనపడటంలేదా? ఇంట్లో ఉండి ఏం చేస్తావ్ పొద్దంతా? టీవీ చూడటం తెలుసు, ఆ దుమ్ము దులపడం రాదా? ప్రతీది చెప్పాలి...” అని విసుక్కుంటూ లంచ్ బాక్స్ తీసుకుని వెళ్లి పోయాడు రమేష్.

000

“హాయ్! మీనా ఎలా ఉన్నావు? ఏంటి, నీకు పెళ్లి చూపులు జరిగాయంట. అబ్బాయి ఎలా ఉన్నాడు? సంబంధం కుదిరిందా?”

“అబ్బాయి బానే ఉన్నాడు. ఇంకా ఏమీ అనుకోలేదే రాజీ! ఆ మధ్యవర్తి చెప్పింది చూస్తే అన్నీ బాగానే ఉన్నాయనిపిస్తుంది. కాని ఎన్ని నిజమో, ఎన్ని అబద్ధమో నాకేమీ పాలుపోవటం లేదు. నాన్నగారేమో, అబ్బాయి బాగా సంపాదిస్తున్నాడు. చెడు అలవాట్లు లేవు. ఒప్పుకుంటే మంచిది అంటున్నారు. నాకేమో భయంగా ఉంది. సంపాదన బానే ఉన్నా. చెడు అలవాట్లు లేవు అనగానే ఎలా నమ్మేది ఈ రోజుల్లో? తర్వాత బయటపడితే నా బ్రతుకు తెల్లారి పోతుంది. కదా? నా అంతట నేను అతన్ని గురించి తెలుసు కోవాలంటే కష్టం కదా? పెళ్లి అంటే రిస్క్ తీసుకోవాల్సిందేనా?”

“అవునే మీనా! పెళ్లి ఒక రిస్కే. మన చేతిలో ఏదీ ఉండదు. అన్నింటికీ అడ్జస్ట్ కావాల్సిందే. నాకు రోజూ ఈ గొడవ తప్పడం లేదు. నేనేమో ఉద్యోగనిర్వహణలో రోజూ ఎందరితోనో మాట్లా డాల్సివస్తుంది. ఎప్పుడైనా అర్జెంట్ పని ఉండి, ఎవరైనా ఇంటికి కాల్ చేస్తే మా ఆయనతో చచ్చే గొడవ! నేను తెచ్చే జీతం కావాలి కాని నేను మగాళ్లతో ఫ్రీగా మాట్లాడొద్దు అంటాడు. నాకు ముందే ఈ సంగతి తెలిసుంటే అస్సలు పెళ్లి చేసుకునేదాన్ని కాదు. ఇప్పుడు ఏమీ చేయలేను” అంది రాజీ.

“అబ్బబ్బా! రోజూ ఈ ఆఫీసు, ఇంటిపనితో చచ్చిపోతున్నాను. ఆ పనిమనిషి సరిగ్గా రాదు. ఆఫీసులో ప్రాజెక్ట్ వర్క్ అని ఎప్పుడు తింటానో, ఎప్పుడు ఇంటికొస్తానో కూడా తెలియటంలేదు. ఆఫీసు పనయ్యాక, ఇంటికెళ్లే ఓపిక కూడా ఉండదు ఐనా వెళ్లి మళ్లీ ఇంటిపని చూడాలి. క్రెష్ నుండి పాపను తీసికెళ్లి వంట చేసి ఇల్లు సర్దుకోవాలి. ఆయన ఒక్క పనిలోనూ సాయపడరు. ఏమంటే నా బిజినెస్ టెన్షన్స్ నాకున్నాయి అంటారు. ఉద్యోగం, ఇంటిపనితో ఒళ్లూ హూనమైపోతూంది...” అనుకుంటూ వంట చేస్తూంది కావ్య.

“ఏమోయ్! వంటైందా? ఆకలి దంచేస్తూంది. ఇంకా ఎంతసేపు? అవునూ. వచ్చే నెల్లో ప్లాస్మా టీవీ కొందామా?” అడిగాడు భర్త రాజు.

“ఆ వచ్చే! అయిపోయింది! అందంగా ఉన్నాడు, మంచి బిజినెస్ ఉంది అని పెద్దలు చెప్తే, పెళ్లి చేసుకుని ఇప్పుడు అనుభవిస్తున్నాను. తను సంపాదించేది సరిపోదన్నట్టు నన్ను కూడా ఉద్యోగం చేయిస్తున్నారు. ఏమంటే అన్నీ ఆడంబరంగా ఉండాలి అంటారు. బజారుకెళ్లి నచ్చిన చీరో, నగో కొనుక్కునే అవకాశం ఉంది కాని నచ్చిన మొగుడిని వెతుక్కునే అవకాశం ఆ భగవంతుడు ఆడవాళ్లకు ఇవ్వలేదు!” అనుకుంటూ భర్తకూ, కూతురికీ భోజనం వడ్డించసాగింది కావ్య.

‘ఒసేయ్! కనకమ్మా ! ఎక్కడ చచ్చావే? తొరగా నాకు అన్నం పెట్టు ధూ నీయమ్మ! ఎప్పుడు చూసినా చారు, పచ్చడి మెతుకులే సంపాదించిదంతా ఏం చేస్తున్నావే? మొగుడికి కమ్మగా వండిపెడదామన్న బుద్ధి లేదూ?”

తాగి వచ్చిన మొగుడి అరుపులు విని కోపంతో రెచ్చిపోయింది కనకమ్మ. “ఏంట్రా? తాగి ఇష్టమొచ్చినట్టు వాగుతున్నావ్ సంపాదించినదంతా తాగుడుకూ, మట్కాలకూ పెట్టేస్తావ్, సిగ్గు లే జన్మ! ఇంకా నీకు కోడికూరా, చేపల పులుసు పెట్టాలా? పెట్టిం తిను, అదే ఎక్కువ. చేసుకున్నందుకు జన్మంతా భరించక తప్పద ఊరుకున్నా. లేకుంటే ఎప్పుడో తన్ని తగలేసేదాన్ని. నువ్వు ఇ

తాగుబోతువని తెలిసుంటే చావనైనా చచ్చే దాన్ని కాని, నిన్ను చేసుకునే దాన్ని కాదు!" అని మొగుడిని తిట్టి వెళ్లి పడుకుంది కనకమ్మ.

ఇలా చాలామంది మహిళలు తమకు నచ్చని, తమ అభిరుచులకు అనుగుణంగా లేని భర్తలతో వేగలేక, విసిగిపోయి కనీసం తమ కూతుళ్ల కైనా ఇలాంటి పరిస్థితి రాకుండా ఏదో ఒకటి చేయాలి అని నిశ్చయించుకుని, ఆ కాలనీలో ఉన్న అరుణక్కను కలిశారు.

ఆవిడ ఎప్పుడు ముక్కుసూటిగా మాట్లాడే వ్యక్తి. వాళ్ల గోడు విన్న అరుణక్క, "ఎందుకు మీరు అంత కంగారుపడతారు? అయిందేదో అయిపోయింది. మీలాంటి పరిస్థితి మీ కూతుళ్లకు రాకుండా ఉండేలా మీరు ప్రయత్నించొచ్చు. ఇన్నేళ్లూ మీ మొగుళ్ల కోసం మంగళగౌరీవ్రతం, వరలక్ష్మీ వ్రతం, ఇలా ఎన్నో నోములూ, వ్రతాలూ చేస్తున్నారు కదా. అలాగే ఈ సమస్య కోసం కూడా ఆ లక్ష్మీదేవిని ప్రార్థించి వ్రతం చేయండి. మనస్పూర్తిగా చేస్తే ఆ అమ్మవారు తప్పకుండా మీ కోరిక తీరుస్తుంది. ఒక వ్రతం ఉంది, దాని పేరు 'మై చాయిస్' అంటే మీకు నచ్చిన మగాడినే మీరు మొగుడుగా చేసుకోండి" అని ఆ వ్రతానికి కావలసిన పూజాసామగ్రి, వ్రతవిధానం, వగైరా అన్ని చెప్పింది.

ఇంత మంచి వ్రతం గురించి తెలుసుకున్న ఆడవాళ్లందరూ, తమ స్నేహితురాళ్లకు మొబైల్, SMS, Orkut ద్వారా చెప్పుకుని అందరు కలిసి ఒకే రోజు. ఒక మినీ హాలులో వ్రతం చేశారు. అంతమంది ఆడాళ్లు కలిసి, "ఈ మొగుళ్లతో వేగలేము తల్లీ!" అని మొరపెట్టుకుంటే ఆ తల్లి ఊరుకుంటుందా??..

అల వైకుంఠపురములో శేషయనుడై అరమోడ్పు కనులతో చిరునవ్వు చిందిస్తున్న శ్రీవారిని చూచి, లక్ష్మీదేవి, "స్వామీ!" అని గోముగా పిలిచింది.

"ఊ! చెప్పు దేవీ!"

"స్వామీ! విన్నారు కదా, నా భక్తురాళ్ల మనోవేదన! దానికి పరిష్కారం లేదా? భక్తపరాయణులు కదా, దీనికి పరిష్కారం చూపలేరా?"

"అదే ఆలోచిస్తున్నా దేవీ! మీ భక్తురాళ్లకు ఆవేదన ఉండటం మాకు కూడా సంతోషం కాదు."

అప్పుడు అయ్యవారు బ్రహ్మను పిలిచి "కుమారా! త్వరగా ఈ సమస్యను తీర్చే ఉపాయం ఆలోచించు. లేకుంటే పుట్టగతు లుండవు. లేడీ కస్టమర్ల సమస్యలు వెంటనే తీర్చాలి. జాగ్రత్త!" అని హెచ్చరించాడు.

అప్పటికే దివిలో కూడా అంతా కంప్యూటరైజ్డ్ ఐపోయింది. ముఖ్యంగా బ్రహ్మ, తన సృష్టికార్యకలాపాలు అన్నీ టైముకు చేసుకోలేకపోతున్నానని, ఒక సూపర్ కంప్యూటర్ ఏర్పాటు చేసేసు కున్నాడు. తీవ్రంగా ఆలోచించి ఉన్నవాళ్లని మార్చడం వీలు కాదనీ, పుట్టబోయే ప్రతి అబ్బాయికీ ఒక విచిత్రమైన చిప్ ఏర్పాటు చేశాడు. ఆ అబ్బాయి పెరిగి పెద్దవాడయ్యాక, ఎవరైనా అమ్మాయి అతన్ని మెచ్చి తన భర్తగా చేసుకోవాలని అనుకుంటే, ఆ అబ్బాయి గుణగణాలు, చదువు, ఉద్యోగం, జీతం, బ్యాంక్ బ్యాలెన్సు, అప్పులు, మొదలైన వివరాలన్నీ ఆ అబ్బాయి నుదుటిలో LED డిస్ప్లేలో కనిపిస్తాయి. వాటిని ఆధారంగా అతన్ని పెళ్లి చేసు కోవాలో, వద్దో అని అమ్మాయి నిర్ణయించుకోవచ్చు.

> తాగి వచ్చిన మొగుడి అరుపులు విని కోపంతో రెచ్చిపోయింది కనకమ్మ. "ఏంట్రా? తాగి ఇష్టమొచ్చినట్టు వాగుతున్నావ్, సంపాదించిన దంతా తాగుడుకూ, మట్కాలకూ పెట్టేస్తావ్, సిగ్గు లేని జన్మ! ఇంకా నీకు కోడి కూరా, చేపల పులుసు పెట్టాలా?

**పాతికేళ్ల తర్వాత...**

పెళ్లిచూపులు జరుగుతున్నాయి.

"అమ్మాయిని తీసుకురండి" పెళ్లికొడుకు తండ్రి అన్నాడు.

అమ్మాయి వచ్చి అందరికి నమస్కరించి కుర్చీలో కూర్చుంది. "రాజారాంగారూ! మీకు తెలియనిదేముంది? మా అమ్మాయి ఇంజినీరింగ్ చేసి పెద్ద కంపెనీలో ఉద్యోగం చేస్తుంది. పాతికవేల జీతం. అందుకే కట్నం ఇవ్వదలుచుకోలేదు. నా దగ్గరున్న ఆస్తి పిల్లల చదువులకే పెట్టుబడి పెట్టాను. తన జీతమే మీకు కట్నం అనుకోండి. కానీ అమ్మాయికి నచ్చితేనే ఈ పెళ్లి ముచ్చట్లు ముందుకు కదిలేది" అని మెల్లిగా చెప్పాడు పెళ్లికూతురు తండ్రి సుబ్బారావు.

పెళ్లికూతురు తల ఎత్తి అబ్బాయిని చూసింది. 'పర్లేదు, బానే ఉన్నాడు. మంచి ఫ్యామిలీ, పెద్ద ఉద్యోగం అని తెలిసింది. ఇతడిని చేసుకుంటే బానే ఉంటుందా?' అనుకుంది.

అప్పుడు విచిత్రంగా ఆ అబ్బాయి నుదుటి మీద ఒక LED స్క్రీన్ ప్రత్యక్షమైంది. అందులో "చదువు- పి.జి, ఉద్యోగం మేనేజర్, జీతం- యాభైవేలు, అప్పులు లేవు, ఆస్తి-ఒక ఫ్లాట్, బైకు, బ్యాంకు బ్యాలెన్సు-పది లక్షలు, సిగరెట్ మాత్రం అప్పుడ ప్పుడు తాగుతాడు. బుద్ధి మంతుడు, కాని చాలా మెతక మనిషి. అమ్మ చెప్పిందే వేదం అతనికి" అని కనిపించింది.


'అన్నీ బానే ఉన్నాయి. అమ్మ చెప్పినట్టు వినేవాడైతే నేను చెప్తే వినేలా చేయడం అంత కష్టమేమీ కాదు' అనుకున్న అమ్మాయి లోపలికి వెళ్లి, తల్లికి "ఓకే" అని చెప్పింది. కట్నకానుకలు లేకుండా మరుసటి నెలలోనే వాళ్లిద్దరి పెళ్లి జరిగిపోయింది.

లత, రామకృష్ణ మంచి స్నేహితులు. కాని పెళ్లి గురించి ఆలోచించలేదు. ఒకరోజు వాళ్లిద్దరూ గుడిలో కలుసుకున్నారు.

"లతా! మనం ఒకరికొకరు బాగా అర్థం చేసుకున్నా మనుకుంటా. నాకు ఉద్యోగంలో ప్రమోషన్ వచ్చింది. మన పెద్దలకు చెప్పి పెళ్లి చేసుకుందాము. ఏమంటావు?" అని అడిగాడు రామకృష్ణ.

లత కొద్దిసేపు ఆలోచించింది. పాప్ కార్న్ తింటున్న రామకృష్ణను తదేకంగా చూసింది. అప్పుడు అతని స్క్రీన్ కనిపించింది. అందులో అతని జీతం-15,000, ఆస్తి-ఒక ఇల్లు, అప్పులు-50,000, బ్యాంకు బ్యాలెన్సు-4000, ఇద్దరు చెల్లెళ్లకు చేయాల్సిన పెళ్ళిళ్ళు, ఆడంబరాలంటే ఇష్టం లేదు. భార్య కూడా ఉద్యోగం చేస్తే తనకు కష్టాలు కాస్త తగ్గొచ్చు. ఉన్న దాంట్లోనే సర్దుకుపోయే భార్య కావాలి" అని కనిపించింది.

అప్పుడు లత 'నేను చేసిన డిగ్రీకి ఏముద్యోగం వస్తుంది? నాకు ఉద్యోగం చేయడం ఇష్టం లేదు. ఆఫీసులో, ఇంట్లో చేయటం నా వల్ల కాదు. పైగా ఇన్ని బాధ్యతలు. అమ్మో, నావల్ల కాదు!' అనుకుని "సారీ రామకృష్ణా! నేను పెళ్లి గురించి ఇంకా ఏమీ ఆలోచించలేదు. మా వాళ్లు ఒప్పుకుం టారను కోను. పెద్దలను ఎదిరిం చడం నాకిష్టం లేదు. మనం మంచి



"స్నేహితుల్లా ఉందాం" అని లేచి వెళ్లిపోయింది.

అక్కడ స్వయంవరం జరుగుతూంది. అమ్మాయిలూ, అబ్బాయిలూ, వాళ్ల తల్లి దండ్రులతో వచ్చారు. ఇప్పుడు రోజులు మారి పోయాయి కదా. అమ్మాయిలు తాము కోరుకున్న లక్షణాలు గల అబ్బాయిలను వారి నుదుటిపై కనపడే స్క్రీన్‌లపై చూసి మెచ్చేశారు. అబ్బాయిలకు తమకు అమ్మాయి నచ్చినా, అమ్మాయికి తాము నచ్చుతామో, లేదో, అన్న టెన్షన్ ఉంది. చివరికి సగం మంది అబ్బాయిలు ఏ అమ్మాయికీ నచ్చలేదు. అందరూ పెద్ద ఉద్యోగాల్లో ఉన్నవారే. కానీ, అమ్మాయిలకు వాళ్లు తగినట్టుగా లేరు మరి!

రాజేంద్ర ఒక పెద్ద కంపెనీలో సిఏగా పని చేస్తున్నాడు. అతడిని పెళ్లి చేసుకోవాలని వచ్చిన గీతకు, "చదువు సి.ఎ. పెద్ద కంపెనీలో ఉద్యోగం, కారు, ఇల్లు, ఆస్తీ, గట్రా బాగానే ఉన్నాయి. కాని అనుమానం ఎక్కువ. తన భార్య ఉద్యోగం చేయకూడదు. ఇంట్లోనే ఉండి అందరినీ బాగా చూసుకోవాలి." అని కనిపించింది. అది చూసిన గీత ఇలాంటి అనుమానం మొగుడు నాకొద్దు అంటూ ఛీ కొట్టింది అందరి ముందూ. అది చూసిన ఏ అమ్మాయీ అతని వైపు తిరిగైనా చూడలేదు. చాలా సేపు చూసి వాళ్లు అవమానంతో ఇంటికెళ్లారు. దారి పొడుగునా తల్లిదండ్రులు, రాజేంద్రను బాగా తిట్టారు. అతడు ఏమీ చెప్పలేక తల దించుకున్నాడు.

చైతన్య గవర్నమెంట్ ఉద్యోగి. అతను కూడా స్వయంవరానికి వచ్చాడు. ఇంజినీరింగ్ చదివి ఉద్యోగం చేస్తున్న లీల, అతన్ని చూసి పెళ్లి చేసుకుంటే ఎలా ఉంటుంది అని ఆలోచించగానే "ప్రభుత్వోద్యోగం, పదివేల జీతం, ఇంకా లంచం తీసుకునే అలవాటు కాలేదు. ఎప్పుడైనా ఫ్రెండ్స్‌తో కొద్దిగా తాగడం అలవాటు. భార్య ఉద్యోగం చేసినా, చేయకున్నా ఇష్టమే. అప్పులేమీ లేవు. కానీ జీతంతోనే ఇల్లు గడిపే పొదుపరి భార్య కావాలి" అని కనిపించింది.

లీల, "ఈ కాలంలో ఇంత కంటే మంచి మొగుడు ఎక్కడ దొరుకుతాడు? పైగా పర్మనెంట్ ఉద్యోగం. నాకిష్టముంటే ఉద్యోగం చేస్తాను. లేకుంటే మానేయొచ్చు" అనుకుని వెంటనే పెళ్లికి ముహూర్తం పెట్టించమంది.

అలా ఆ స్వయంవరంలో సగంమంది అబ్బాయిలు మాత్రమే అమ్మాయిలకు నచ్చారు. ఇలా ఎన్నో చోట్ల ఇలాంటి సమస్యలు తలెత్తాయి. ఎందరో అబ్బాయిలు పెళ్లి కాకుండా మిగిలిపోతున్నారు. అంతా గోలగోలగా ఉంది. తమ అందాలు మెరుగులు దిద్దుకోవచ్చు. జీతం అంటే కష్టపడి పెంచుకోవచ్చు. లేదా వేరే బిజినెస్సుల్లో సంపాదించు కోవచ్చు. కాని ఈ గుణగణాలు ఎలా మార్చుకోవడం? అని ఇకటే దిగులు పట్టుకుంది అబ్బాయిలకు, వారి తల్లిదండ్రులకు. అసలు ఇలా అబ్బాయి గుణగణాలు ఎలా తెలిసిపోతున్నాయి? అని ఆ పిల్లల తల్లిదండ్రులు విచారించారు. దీనికి కారణం ఆ అమ్మాయిల తల్లులు చేసిన 'మై చాయిస్' వ్రతం అని తెలిసింది.

దానికి విరుగుడు కనుక్కోవాలని అబ్బాయిలూ (ముఖ్యంగా అమ్మాయిలకు నచ్చనివాళ్లు), వాళ్ల తల్లిదండ్రులూ కలిసి, ఇంటర్‌నెట్‌లో వ్రతాల గురించి వెబ్‌సైట్లన్నీ వెతికారు. కాని ఒక ఆన్‌లైన్ గురువు ఆషాఢభవభూతి గురించి తెలిసింది. అందరూ ఆ స్వామిని కలుసుకోవాలని, తగిన ఫీజ్ క్రెడిట్ కార్డుతో కట్టి తమ సమస్యను వివరించారు.

"స్వామీ! పాతికేళ్ల క్రితం 'మై చాయిస్' అనే వ్రతం చేసి అమ్మాయిలు తమకు నచ్చిన, కావలసిన అబ్బాయిలను పెళ్లి చేసుకుంటున్నారు. అసలే అమ్మాయిలకు కొరత ఎక్కువగా ఉంది. పైగా ఈ పద్ధతి వచ్చి, ఎంతో మంది అబ్బాయిలు పెళ్లి కాకుండా ముదిరిపోతున్నారు. 'మీరే పరిష్కరించాలి" అని మెయిల్స్ పంపారు.

దానికి, వారం రోజులకు అందరికి ఒకే విధమైన సమాధానం వచ్చింది. "ఎందుకర్రా. అలా బాధపడతారు? ఏళ్ల నుండి అమ్మాయిలకు తమ నచ్చినట్లుగా జీవితభాగస్వామిని ఎంచుకునే అవకాశం లేకుండింది. పెద్దలు ఎలా చెప్తే అలా ఒప్పుకుని ఎదురు మాటడక, తల వంచి తాళి కట్టించుకున్నారు...ప్రేమించి చేసుకున్నా, ఆ తర్వాత అబ్బాయిల అసలు రంగు బయటపడి బాధపడ్డ అమ్మాయిలెందరో. వాళ్లు ఎంతో నిష్ఠతో వ్రతం చేసి ఆ వరం తెచ్చుకున్నారు. అబ్బాయిలను కూడా అమ్మాయిలకు ఎలాంటి అబ్బాయిలు కావాలనుకుంటున్నారో అలా తయారవ మనండి. లేదా అబ్బాయిలను కూడా వ్రతం లేదా హోమం చేయమనండి. తప్పేముంది?" అని కుండబద్దలు కొట్టినట్టుగా ఉంది ఆ మెయిల్‌లో.

అది చూసి అబ్బాయిలు, "ఇప్పటికిప్పుడు మా గుణాలు మార్చుకోవాలంటే అయ్యే పనా? ఆ వ్రతమేదో చేసేస్తే పోలా?" అని నిర్ణయించుకున్నారు. వెంటనే ఆ ఆన్‌లైన్ గురువు ఆషాడభవభూతి ఆశ్రమానికి వంద డాలర్ల ఫీజు కట్టారు. అది కాస్త ఎక్కువే అయినా పెళ్లి కోసం తప్పదు అనుకుని వేలమంది ఆ ఫీజు కట్టేశారు. రెండు రోజుల తర్వాత 'ఛేంజ్ మీ' వ్రతవిధానం గురించిన మెయిల్స్ వచ్చాయి అందరికి. దాని వివరాలు ఇలా ఉన్నాయి.

" 'ఛేంజ్ మీ' వ్రతం ఎంతో కాలంగా పెళ్లి కాని అబ్బాయిలకు ఒక గొప్ప వరం. ఇందులో ఫీజ్ కట్టి చేరినవారికి ప్రపంచంలోని 21 హిందూ దేవాలయాల్లో, చర్చిల్లో, మసీదుల్లో ప్రవేశం కల్పించి గుర్తింపు నంబరు ఇస్తాము. ప్రతి అబ్బాయి 108 రోజుల పాటు, రోజూ ఉదయం స్నానం చేసి శుచిగా, ఈ ప్రార్థనస్థలాల్లో ఆన్‌లైన్ పూజలు చేయాలి. వీరందరికి ప్రత్యేక సర్వర్, వారి పూజకు ఆటంకం లేకుండా ఏర్పాట్లు చేశాము. చివరి రోజు కొత్తగా పెళ్లయిన అబ్బాయికి తమ శక్త్యనుసారంగా భోజనం, బట్టలు పెట్టి సత్కరించి, అతని ఆశీర్వాదం తీసుకోవాలి. ఈ పూజ నిష్ఠగా చేస్తే, అది ముగిసేసరికి, అమ్మాయిలకు నచ్చని గుణాలన్నీ మాయమవుతాయి. ఇది నిజం! తప్పక జరుగుతుంది!"

ఏముంది? పెళ్లి కాకుండా ఉండే కంటే ఈ వ్రతం చేయడం ఉత్తమమని మంచి రోజు చూసుకుని, అబ్బాయిలందరూ తమ స్నేహితులను కూడగట్టుకుని, వ్రతం చేసి చివరలో భారీ హోమం మొదలుపెట్టారు.

ఉద్ధృతంగా జరిగిన ఆ వ్రతం, హోమాల ధాటికి ఇంద్రుడి పీఠం కదిలింది. బ్రహ్మకు దిక్కు తోచలేదు. "కంప్యూటర్లో వైరస్ వస్తే ఎలాగో దాన్ని తీసెయ్యొచ్చు. ఇప్పుడు ఈ మనుష్యుల తల రాతలు ఎలా మార్చేది?" అని మూడు తలలూ పట్టుకుని కూర్చున్నాడు, ఎప్పుడు పిత్రుదేవుళ్ల నుండి పిలుపు వస్తుందో అని భయపడుతూ. దేవతలందరూ కలిసి అయ్యావారి దగ్గరకు పరిగెత్తారు. అమ్మవారు

# నమ్రత

'నమ్రత' ఓ సద్గుణం వినయం, విధేయత, నమ్రత ఉత్తమ పురుషుని లక్షణాలు ఎటువంటి వ్యక్తుల దగ్గరనైనా ఎటువంటి పనైనా సాధించాలంటే నమ్రత చాలా ముఖ్యం. అలా అని అతి నమ్రతను ప్రదర్శించనూ కూడదు. ఆఫీసుల్లోగానీ, నలుగురు మధ్య సంభాషిస్తున్నప్పుడుగాని, మనకంటే జ్ఞానవంతులూ, పెద్దలు మనచుట్టూ ఉన్నప్పుడుగాని ఎంతో నమ్రతగా మెలగాలి అప్పుడే మనకు తగిన విలువ (గౌరవం) వస్తుంది.

నమ్రతగా ప్రవర్తించడం వల్ల నష్టపోయే దేమీ లేదు. ఒకరి దగ్గర మనం ఉద్యోగరీత్యా ఉన్నప్పుడు నమ్రతగా ప్రవర్తించి వారి మెప్పు పొందేటందుకు ప్రయత్నించడం చాలా మంచిది. ఏదైనా మన హక్కును సాధించాలంటే మొదట నమ్రతగానే సంప్రదింపులు సాగించాలి. మన నమ్రత ఎదుటివాడు హలహీనంగా భావించి చులకనగా ప్రవర్తించినప్పుడు నమ్రతకు ఇక ... ఉండదు. కనుక మన నమ్రత ఎదుటి వాడు గమనించి అతనూ తగిన గౌరవ మర్యాదలు ఇచ్చి పుచ్చుకునే ధోరణిలో ఉండాలి.




రామాయణంలో శ్రీరామచంద్రుడి సోదరులందరూ ఎంతో నమ్రతను ప్రదర్శించి రామచంద్రుని మన్ననలనుపొందినవారే. ఒక విశ్వాసమైన సేవకుడుగాని, నమ్మిన బంటుగాని యజమాని ముందు ఎంత నమ్రతగా ఉండాలో హనుమంతున్ని ఆయన గుణగణాల నీ సేవా తత్పరతనీ నమ్రతనీ జీవితాంతం, మనం అధ్యనం చేయవలసిందే. అలాగే అన్న వద్ద తమ్ముడు ఎంత నమ్రతగా మెలగాలన్న సద్గుణాన్ని లక్ష్మణుని గురించి తలచుకోవాలి. శ్రీరామచంద్రునికి సీతమ్మకూ, లక్ష్మణస్వామి చేసిని సేవలు, వారి ముందు అతని నమ్రత చిరస్మరణీయం అన్నా వదినలతోపాటు లక్ష్మణుడూ తన భార్య ఊర్మిళాదేవిని, కన్నతల్లిని సహితం వదిలి అడవులలో అహర్నిశం వారికి చేసిన సేవలూ, చూపిన నమ్రతా భావమూ ఆదర్శణీయం.

ఒక వ్యక్తిని మహాపురుషునిగా గుర్తించాలంటే అతని నమ్రతే ఆధారమని రస్కిన్ అనే మేధావి తన అభిప్రాయాన్ని వెలిబుచ్చాడు. సాధనమున పనులు సమకూరు ధరలోన అన్నట్లే నమ్రతతో, కూడా పనులు సమకూర్తాయన్నది నగ్న సత్యం.

నమ్రత కలిగి ఉండాలంటే మనలో ఎంతో ఓర్పు, సహనం, సహృదయం, శాంతం హృదయంనిండా, మనసునిండా ఉండి తీరాలి. భర్తముందు భార్య నమ్రతగా ఉండటము తప్పుకాదు. అట్లాగే భార్య ముందు భర్త నమ్రత ప్రదర్శించడమూ తప్పు కాదు. భార్యాభర్తల మధ్య నమ్రత భావన ఉంటే పుట్టిన పిల్లలూ ఎంతో నమ్రత నేర్చుకుంటారు. నమ్రత భావన చిన్నప్పట్నుంచే అలవడాలి. నమ్రతగా పెరిగినా పిల్లలకు ఉజ్జ్వల భవిష్యత్తు ఉంటుంది.

నేటి విద్యార్థులు ఉపాధ్యాయులంటే ఏ మాత్రం నమ్రత పాటించడం లేదు. నమ్రతతో విద్యాభ్యాసం చేయాలి. గురువుల ముందు నమ్రతగా ప్రవర్తించాలి. వారి ఆశీస్సులు పొందితేనే భవిష్యత్తు నమ్రత భావనను ఖండించడం సబబు కాదు. నమ్రతగా ఉండటం తప్పుకాదు.

మనకంటే వయసులో పెద్దవారిని గౌరవించడం అంటే దొంగ నమస్కారాలు పెట్టడం కాదు నమ్రతగా మెలగడం అవసరం. పెద్దలు చెప్పేమాటలు ఆషామాషీగా తీసిపారేయ కుండా నమ్రత కలిగి శ్రద్ధగావిని సాధ్యమైనంత వరకూ విధిగా ఆచరించే ప్రయత్నం చేయాలి. నమ్రత భావంతో మెలగడం వల్ల మనశ్శాంతిగా ప్రశాంతంగా ఉండేందుకు వీలవుతుంది. నమ్రతగా జీవించడమంటే ఏదో త్యాగం చేస్తున్నట్టు కాదుగదా సానుకూల వాతావరణం ఇరువురి మధ్య కొనసాగడానికి నమ్రత వారధిగా నిలుస్తుంది.

లంకలో సీతాన్వేషణకు వెళ్లిన ఆంజనేయస్వామి అశోక వృక్షం కింద దుఃఖితయై కూర్చున్న సీతమ్మను చూసి ఎంతో నమ్రతగా దగ్గరికి శ్రీరామచంద్రుని జ్ఞాపికను అందజేయడం వల్ల ఆమె అతన్ని విశ్వసించి, ఆనందించి, హనుమంతుణ్ని మనస్ఫూర్తిగా అభినందించింది. నమ్రత గుణం వల్ల ఎటువంటి వారి హృదయాన్నైనా చూరగొన వీలవుతుంది.

నమ్రత ఎవ్వరూ అందించారు ఎవరికివారు ఆ నమ్రతగుణాన్ని అలవర్చుకోవాలి. పెంపొందించుకునేందుకు ప్రయత్నించాలి. ఒక ఉద్యోగం సంపాదించాలన్నా, ఓ వ్యక్తి ఆదరాభిమానాలు పొందాలన్నా ఓ రెకమెండేషన్ కావాలన్నా ఏ వ్యక్తి ద్వారానైనా కావలసిన పని సజావుగా విజయవంతం చేసుకోవాలన్నా నమ్రత ఒక్కటే పరమాయుధం నమ్రత ఆయుధంతో ఎట్టివారితోనైనా జయించగలమనే విశ్వాసం ఉండాలి.

నోరు లేని జంతువులు ఎన్నో మన ముందు తోకలాడిస్తూ చిలిపిగా మన వైపు చూస్తూ వినమ్రంగా ఎంతో నమ్రతగా మనల్ని చుట్టుముట్టి ఉక్కిరిబిక్కిరి చేస్తుండడం చూస్తున్నాం గదా. జంతువులకు. పశు పక్ష్యాదులకు నమ్రత ప్రసాదించాడు దేవుడు. మనకు అన్ని తెలివితేటలూ అవయవసంపదా, స్థిరచరాస్తులూ ప్రసాదించిన ఆ దేవుడి ముందు కూడా నమ్రతగా మెలగలేనిమానవ మృగాల్లా ప్రవర్తిస్తుంటాం. దేవుణ్ణి అనుక్షణం నమ్రతగా మౌనంగా ప్రార్థించాలి. మరింత నమ్రత గుణాన్ని ప్రసాదించమని. అప్పుడే జీవితం ఆనందమయం.

- తులసీరాం 9177534690

సంగతి తెలుసుకుని ముసిముసి నవ్వులు! జరిగిన సంగతి తెలుసుకున్న అయ్యావారు వెంటనే విరించిని పిలిచాడు.

"ఏంటబ్బాయ్! ఈ గోల ఏంటి? అప్పుడేమో అమ్మాయిల వ్రతం, ఇప్పుడు అబ్బాయిల వ్రతం, హోమంతో ముల్లోకాలూ దద్దరిల్లేలా చేస్తున్నారు. నీ సృష్టికార్యక్రమంలో ఈ అవకతవకలేంటి? అసలే నువ్వు సూపర్ కంప్యూటర్ వాడుతున్నావు" అని అడిగాడు.

"తండ్రీ! నేనూ అదే చూస్తున్నా. అసలే నెట్ ప్రాబ్లెం, ఇప్పుడేదైనా మార్పులు చేద్దామంటే వైరస్ అంటుకున్నట్టుంది. నా కంప్యూటర్ సతాయిస్తూంది. నాకేమీ పాలుపోవటం లేదు. మీరే ఏదో దారి చూపండి ప్రభూ!!" అని మొరపెట్టుకున్నాడు విరించి.

అప్పుడు అయ్యావారికి తప్పనిసరై, దివి నుండి భువికి ఆన్‌సైట్ వచ్చాడు. శ్రీమతి మాట విని అమ్మాయిల గురించి ఆలోచించి తీసుకున్న నిర్ణయం, అబ్బాయిలకు సంకటంగా మారింది కనుక, దాన్ని మార్చకతప్పదనుకుని, ఆ వ్రతం చేసుకున్న అబ్బాయిల అవలక్షణాలు (ముఖ్యంగా తమ భార్యలను బాధించేవి), మారేటట్టుగా చేసి, "హత్తోస్మి!" అనుకుంటు వెళ్లి, శేషతల్పంపై నిదురించాడు. కాని శ్రీలక్ష్మి మోహంలో మందహాసం ఇంకా పెరిగింది సంతోషంతో.

ఎలాగైతేనేమి, మొదటి వ్రతం వల్ల అమ్మాయిలకు, తమకు నచ్చిన వరుడిని పెళ్లి చేసుకునే అవకాశం. రెండో వ్రతం వల్ల భార్యలను బాధించే లక్షణాలు అబ్బాయిలలో మాయమవడం! ఎంత వారలైనా కాంతదాసులే కదా!